క్లుప్తంగా

సామాజిక సేవ చేయాలి



భిక్కనూరు: కుల సంఘాల నేతలు సామాజిక సేవ కార్యక్రమాలపై దృష్టి సారిస్తే ప్రజలకు ప్రయోజనం కల్గుతుందని ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు గంప గోవర్ధన్‌ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీషరెడ్డి, ప్రతినిధులు సురేషరెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భాపురెడ్డి, భిక్షపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వంశిరెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

పడకేసిన పనులు



బాన్సువాడ: పట్టణంలోని పాత అంగడి బజారులో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ సముదాయ నిర్మాణ పనులు మందకొడిగా కొనసాగుతున్నాయి. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృషితో వెజ్, నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమాదాయం నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేశారు. గత ఏడాది ఫిబ్రవరిలో పనులు ప్రారంభించినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సరిగా చేపట్టడం లేదు. దీంతో పాత బాన్సువాడకు వెళ్లే దారిలో బాలికల ఉన్నత పాఠశాల వద్ద రోడ్డుపైనే కూరగాయల మార్కెట్‌ను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

డాక్టరేట్ పొందిన విద్యార్థికి సన్మానం



బీబీపేట: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన చెప్యాల నర్సింలు అనే విద్యార్థి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా గ్రామస్తులు ఆయన్ను ఆదివారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ యూనివర్సిటీ 'నమామి జీవితం, ఉద్యమం, సాహిత్యం' అనే అంశంపై చేసిన పరిశోధనలకు యూనివర్సిటీ నుంచి ఆయన ఇటీవల డాక్టరేట్ అందుకున్న విషయం తెలిసిందే.

రోడ్డు వేశారు.. మొరం మరిచారు



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం ఎస్సీ హాస్టల్ నుంచి మందోట వరకు అందంగా సిమెంట్ రోడ్డు వేశారు. అయితే రోడ్డుకు ఇరువైపులా మొరం వేయడం మరిచారు. వాహనాలు ఎదురుగా వస్తే రోడ్డు కిందికి దిగలేని పరిస్థితి నెలకొంది. అయితే మొరం వేయకుండానే కాంట్రాక్టర్‌కు అధికారులు బిల్లులు చెల్లించినట్లు సమాచారం.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన



బాన్సువాడ రూరల్: ఉగాది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సమ్మక్క–సారలమ్మ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తిభావంతో ఉన్న నాటకాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



నిజాంసాగర్: మండలంలోని నర్వ గ్రామంలో పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు భూమి పూజ చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్గంటి సంగమణి, ముదిరాజ్ సంఘం నాయకులు గొట్టం నర్సింలు, గొర్గంటి రాములు, కాశీనాథ్, అనుసూజ, కాశీరాం పాల్గొన్నారు.

హాజరు పక్కా.. అవినీతికి చెక్

- పని చేసేచోట నుంచి కూలీల ఫొటోలు అప్‌లోడ్ చేసేలా చర్యలు
- ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేకంగా సిమ్‌కార్డుల జారీ



కుప్రియాల్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

సదాశివనగర్: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా కూలీల హాజరును పక్కాగా అమలు చేస్తున్నారు. గతంలో కొందరు కూలీలు పనులకు హాజరుకాక పోయినా పనులకు వచ్చినట్లు హాజరు వేసేవారు. సామాజిక తనిఖీల్లో ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన అధికారులు జనవరి నుంచి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్.ఎం.ఎం.ఎస్) యాప్ ద్వారా హాజరు తీసుకుంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గతంలో లేకపోవడంతో ఆ విధానాన్ని అమలు చేయడం అధికారులకు కష్టంగా ఉండేది. ప్రభుత్వం తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవడంతో యాప్ ద్వారా హాజరు శాతాన్ని పక్కాగా అమలు చేస్తున్నారు. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడినట్లైంది. గతంలో ఒక వర్క్ ఐడీ కింద 20 మందికి మించితే ఆ గ్రూప్ ఫొటో నమోదు చేయాల్సి ఉండేది. అయితే ప్రస్తుతం ఒక వర్క్ ఐడీ కింద కూలి పని చేస్తున్న వారి ఫొటోలను విడివిడిగా తీసి యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫొటో తీసుకున్న తర్వాత ఇంటికి వెళ్తారనే ఉద్దేశంతో మొదట తీసిన ఫొటో తర్వాత నాలుగు గంటల విరామం ఇచ్చి తర్వాతే రెండోసారి ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సిన పరిస్థితి. ఈ విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు నెలకు 30 జీబీ కల్గిన సిమ్‌కార్డులు ఇచ్చారు. జిల్లాలో 2.53 లక్షలకు పైగా జాబు కార్డులు ఉండగా అందులో 5.29 లక్షల కూలీల పేర్లు నమోదు చేసుకున్నారు.

అక్రమాలకు తావులేదు



కూలీల హాజరు నమోదు వివరాలు తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయిస్తున్నాం. దీంతో అక్రమాలు చోటుకు తావు లేదు. యాప్ గత ఏడాది నుంచే అమలులోకి వచ్చినా అప్పట్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేక సరిగా అమలు చేయలేకపోయాం. వారిని ప్రభుత్వం విధుల్లోకి తీసుకున్నందున యాప్ వినియోగాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

–సురేందర్‌రెడ్డి, ఎంపీవో, సదాశివనగర్

సమస్యలున్నాయి



యాప్ వినియోగంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కొన్ని సమస్యలు ఎదురొతున్నాయి. పని జరిగే చోట తప్పనిసరిగా ఫొటో తీయాల్సి వస్తోంది. గ్రామంలో వివిధ చోట్ల పనులు చేస్తున్నప్పుడు ఫొటోలు అప్‌లోడ్ చేయడం ఇబ్బందిగా ఉంది. అయితే యాప్ వినియోగం వల్ల పనులు పారదర్శకంగా జరుగుతున్నాయి.

–నాగరాజు, జిల్లా అధ్యక్షుడు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం

కుట్ర రాజకీయాలపైనే దృష్టి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎంపీపీ దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్, బీజేపీ నేతలపై మండిపడ్డ ఎమ్మెల్యే జాజాల సురేందర్

రామారెడ్డి: 75 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో 58 ఏళ్లు కాంగ్రెస్, తర్వాత బీజేపీ పరిపాలనలో కుట్ర రాజకీయాలపైనే దృష్టి సారించారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆరోపించారు. రామారెడ్డిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అయితే కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రా ల్లో ఆ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌కు చెందిన ఎమ్మెల్సీ విఠల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరా రు. ఎంపీపీ దశరథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్రావు, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరా వు, నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, రామారెడ్డి సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ ప్రసాద్, గిద్ద సర్పంచ్ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



బాణాపూర్ తండాలో పనులు ప్రారంభించిన సర్పంచ్

లింగంపేట: మండలంలోని బాణాపూర్ తండాలో సర్పంచ్ పీర్‌సింగ్ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ నాయక్, సిద్దిరాములు పాల్గొన్నారు.

రాజంపేట: మండలంలోని బస్వపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీజ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ సుమలత పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని మార్దండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు

- ఆత్మీయ సమ్మేళనంలో మున్సిపల్ చైర్మన్

నిజాంసాగర్: పద్మశాలి కులానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తెలిపారు. మండల కేంద్రంలోని అచ్చంపేట గెస్ట్ హౌస్ వద్ద ఆదివారం పద్మాశాలి సంఘం ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కమ్యూనిటీ భవనానికి స్థలంతో పాటు నిధులు మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు శిరిగాధ లక్ష్మినర్సయ్య, మండల అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్, పిట్లం, బాన్సువాడ మండలాలకు చెందిన పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మోసం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భిక్కనూరు: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ నేతలు ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న బీజేపీ వైఖరిని నిరసిస్తూ ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా రామేశ్వర్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్ మాదిగ, నాయకులు శ్రీకాంత్, బాలు యాదవ్, ఆడేలు,అభిలాష, సాయికుమార్ మహిపాల్, వెంకటేష, శంకర్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆలయం వద్ద మొరం పనులు

బీబీపేట: మండలంలోని మాందాపూర్ పాటిమీది హనుమాన్ ఆలయం వద్ద బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి రూ. 5 లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి పనులకు సహకారం అందించారు. మొరం పనులు చేయించాలని అడిగిన వెంటనే స్పందించినందుకు ఆలయ కమిటీ చైర్మెన్ చింతకుంట రాజిరెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

దళితులకు న్యాయం చేయాలి

బాన్సువాడ : దళితులపై దాడులు జరిగినప్పుడు వెంటనే స్పందించి న్యాయం చేయాలని దళితుల హక్కుల పోరాట సమితి నాయకులు అయ్యాల సంతోష్, గైని సంతోష్, బంగారు రవి, గోవర్ధన్ తదితరులు ఆదివారం డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

సదాశివనగర్: మండలంలోని ఉత్తునూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా దొడ్లె నరేందర్ రావు, వైస్ చైర్మన్‌గా నరేశ్ గౌడ్, కోశాధికారిగా మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్‌ను ఎన్నుకున్నారు.

బీమా చెక్కు అందజేత

నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన కుమ్మరి నల్లపోశెట్టి గత ఏడాది ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన భార్య సుజాతకు బీఆర్ఎస్ తరపున హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు.

సిద్దరామేశ్వరాలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: శ్రీ సిద్దరామేశ్వరాల అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస చక్రవర్తి, తేజ్వస్వి దంపతులు రూ. 10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, డైరెక్టర్ బస్వయ్య పాల్గొన్నారు.

ఈద్గా అభివృద్ధికి నిధులు

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని ఈద్గా అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 3.23 లక్షల విలువ చేసే చెక్కును మజీద్ కమిటీ అధ్యక్షుడు మైనోద్దిన్‌కు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోదురి సాయగౌడ్, నాయకులు సతీషరెడ్డి, అబ్బు, అజ్మిత్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

బిచ్కుంద: మండలంలోని సితరాంపల్లి, మాన్యాపూర్ గ్రామాల్లో ఆదివారం డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు.

నరసింహుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. పుట్టు వెంట్రుకలు, ఒల్లెలు, వాహన పూజలు, శుభకార్యాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి తెలిపారు.

విప్‌ను సన్మానించిన సెర్ప్ ఉద్యగులు

కామారెడ్డి అర్బన్/ కామారెడ్డి క్రైం: వేతన స్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు కృతజ్ఞతగా సెర్ప్ ఉద్యోగులు ఆదివారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఐకేపీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాజారెడ్డి, రాష్ట్ర సలహాదారు సుధాకర్, ప్రతినిధులు సాయిలు, చామంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు

మద్నూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సందీప్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొన్న స్పీకర్

నస్రుల్లాబాద్: మండలంలోని దుర్కి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పురం బాగయ్య అంత్యక్రియల్లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వీధులను పరిశుభ్రంగా ఉంచాలి

ఎల్లారెడ్డి: పట్టణంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. ఆదివారం ఆయన కార్మికుల హాజరును పరిశీలించి మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలోని చెక్ పోస్టు వద్ద లింగంపల్లి మాజీ సర్పంచ్ కేతావత్ శివరం జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ తెలిపారు.

భవన నిర్మాణ కమిటీ ఎన్నిక

కామారెడ్డి అర్బన్: మున్నూరుకాపు జిల్లా సంఘ భవన నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడుగా కొమిరెడ్డి పెద్దనారాయణ, సలహాదారులుగా నీలం రాజును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిండ్ల అంజయ్య, పి.అంజయ్య తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల రవీందర్, జిల్లా సమన్వయకర్త నీలం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు వెంటనే చెల్లించాలి

పెద్దకొడప్‌గల్: దీర్ఘ కాలిక రుణాలు తీసుకున్న రైతులు వోటీఎస్ కోసం ఈ నెల 31వ తేదీలోగా రుణాలు చెల్లించాలని సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి సూచించారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం లావాదేవీలు, జమ ఖర్చుల వివరాలను కార్యదర్శి సందీప్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్. సంగారెడ్డి, డైరెక్టర్లు సాయగౌడ్, సుభాష్, పటేల్, బంతిలాల్, హన్మయ్య, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



బిచ్కుంద: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కన్వీనర్ కోలావార్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అనే భయం వీడాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు రచ్చ శివకాంత్, నర్సింలు డాక్టర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్ష క్యాలెండర్ల పంపిణీ



రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేటలో ఆదివారం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో రంజాన్ మాస ఉపవాస దీక్ష క్యాలెండర్ ప్రతుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఈర్షద్‌అలీ, టౌన్ అధ్యక్షుడు మహ్మద్‌అఫ్సు, అమేర్ అలీ, బషీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ద్వారా సీతారాముల తలంబ్రాలు

బాన్సువాడ టౌన్: భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం రూ. 116 చెల్లించి ఆర్టీసీ కార్గో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని ఆర్టీసీ డీఎం సాదాశివ్ తెలిపారు. అన్నారు. కార్గో కౌంటర్లలో బుకింగ్ చేసుకునే వారికి నేరుగా ఇళ్ల వద్దకే సరఫరా చేస్తామని పేర్కొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



పిట్లం: మండల కేంద్రలో నీలకంఠ సమాజం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్గల దయానంద్, ఉపాధ్యక్షుడిగా మర్గల రాములు, కార్యదర్శిగా నీలకంటి లోక శివకుమార్, కాల్వ రమేష్, కోశాధికారిగా మర్గల కృష్ణ, సలహాదారులుగా మర్గల సుబాకర్, నీలకంటి మనోహర్, లోక శ్రీనివాస్, తుమ్మ శంకర్, గుండ్ల ప్రేమ్ కుమార్, మర్గల రాజులను ఎన్నుకున్నారు.

బీడీ కార్మికులకు కరువు భత్యం ఇవ్వాలి

బీబీపేట: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికులకు ఏప్రిల్ నెల నుంచి కరువు భత్యం అందజేయాలని నూతన బీడీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శివంది సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు నెలలో 25 రోజులు పని దినాలు కల్పించాలని, వెయ్యి బీడీలకు సరిపడా తునికాకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మినర్సవ్వ, నాగవ్వ, సరస్వతి, కనకవ్వ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

30న శబరి మాత ఆలయ వార్షికోత్సవం



తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరి మాత ఆలయ వార్షికోత్సం 30వ తేదీ నిర్వహించేందుకు ఆశ్రమ ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారామ కల్యాణం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా చామన్‌పల్లికి చెందిన పలువురు శ్రీరామ యజ్ఞం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచే కాకుండా ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు రానున్నా రు. అదేవిధంగా మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సీతారామచంద్ర కల్యాణం, రథోత్సం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

ఆదిలాబాద్ నుంచి తాడ్వాయికి పాదయాత్ర

ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తాడ్వాయి శబరి మాత ఆశ్రమానికి పాదయాత్ర చేపట్టారు. 20 ఏళ్లుగా పాదయాత్రగా రావడం ఆనవాయితీగా వస్తోంది.

వైభవంగా గ్రామ దేవతలకు బోనాలు



గాంధారి: మండల పరిదిలోని గండివేట్‌లో ఆదివారం గ్రామ దేవతలకు వైభవంగా బోనాలు సమర్పించారు. ముత్యాల బోచమ్మ గుడి వార్షికోత్సవం సందర్భంగా భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జల్దిపల్లిలో పెద్దమ్మకు..



లింగంపేట: మండలంలోని జల్దిపల్లి గ్రామంలో పెద్దమ్మకు బోనాలు తీశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇంటింట బోనాలు తీసుకొని ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చారు. అమ్మవారికి వొడిబియ్యం పోసి, ప్రత్యేక పూజలు చేశారు.

మాగి గ్రామంలో..



నిజాంసాగర్: మండలంలోని మాగి గ్రామంలో ముత్యాల పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్ కమ్మరికత్త అంజయ్య తదితరులు ఉత్సవాలను ప్రారంభించారు.

ప్రారంభమైన ఉత్సవాలు

సదాశివనగర్: మండలంలోని వజ్జపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్ ఎర్రం నర్సయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ 28వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కురుమలు రాజకీయంగా రాణించాలి



ఎన్నికైన కురుమ యువ చైతన్య సమితి కార్యవర్గ సభ్యులు

దోమకొండ: మండల కేంద్రంలోని బీరప్ప ఆలయం వద్ద కురుమ యువ చైతన్య సమితి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించాలన్నారు. మండల అధ్యక్షుడిగా జోగిని రమేష్, ఉపాధ్యక్షుడు బండారి దేవరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొరికెల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా పెద్దగోని దేవరాజ్, కోశాధికారి మల్లయ్య, ప్రచార కార్యదర్శి నవీన్, కార్యదర్శిగా ముత్తి బుచ్చిరాజ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేష్, అంబ్ల సాయినిఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ర్యావశ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల గంగాధర్ పాల్గొన్నారు.